ప్రజాశక్తి

మంగళవారం 14 ఫిబ్రవరి 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

నాదెండ్ల మనోహర్‌ను కలిసిన పమిడి రమేష్

జనసేనలోకి పమిడి రమేష్?

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు పమిడి రమేష్ త్వరలోనే జనసేన పార్టీలో చేరనున్నారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఆధ్వర్యంలో సోమవారం ఆ పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను మంగళగిరిలో మర్యాదపూర్వకంగా కలిశారు. పమిడి రమేష్ గతంలో తెలుగుదేశం పార్టీ దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉండేవారు. ఆ పార్టీ అధిష్టానం వైఖరి పట్ల అసంతృప్తిగా ఉన్న ఆయన కొన్ని మాసాల కిందట దర్శి ఇన్‌ఛార్జి పదవికి రాజీనామా చేసి.. తెలుగుదేశం పార్టీలో సామాన్య కార్యకర్తగా ఉన్నారు. గత కొన్ని రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఆయన సోమవారం జనసేన నాయకులు నాదెండ్ల మనోహర్‌ను కలవడం జిల్లాలో రాజకీయంగా చర్చనీయాంశం అయ్యింది. ఆయన త్వరలోనే జనసేన పార్టీలో చేరనున్నట్లు సమాచారం. టిడిపి, జనసేనకు మధ్య పొత్తు కుదిరితే జనసేన పార్టీ జిల్లాలో అడిగే స్థానాల్లో దర్శి కూడా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో దర్శి నుంచే పమిడి రమేష్ జనసేన తరపున పోటీ చేసేందుకు సన్నాహాల్లో ఉన్నట్లు సమాచారం.

వెలిగొండపై రాజకీయ రాద్ధాంతం..

- నిర్వాసితులను వదిలేసి ఒకరిపై ఒకరు విమర్శలు..
- నిధులు కేటాయిస్తేనే ఈ ఏడాది ప్రారంభం సాధ్యం
- పాలకపక్ష నేతలు విమర్శలు మాని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటేనే ప్రాజెక్టు పూర్తి..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వెలిగొండ ప్రాజెక్టును ఈ ఏడాది సెప్టెంబరులో ప్రారంభిస్తామని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే.. అందుకు తగ్గట్టుగా మిగిలిన పనులు పూర్తి చేయించి గడువునకు ప్రాజెక్టును ప్రారంభించేలా చూడాల్సిన బాధ్యత పాలకపక్ష నేతలదే.. దాన్ని వదిలేసి ప్రతిపక్షాలపై విమర్శలు చేసుకుంటూ.. ఇదే ప్రధాన పనిగా సాగడం ఈ సమయంలో విడ్డూరంగా ఉంది. ఎవరు ఎంత చేశారో దీనిపై అందరికీ తెలిసిందే.

మరో ఆరు నెలల్లో వెలిగొండ ప్రారంభించాల్సి ఉంది. ఈ లోగా చేయాల్సిన పనులు చాలా ఉన్నాయి. నిర్వాసితులను అక్కడ నుంచి తరలించాలి. ఏడు వేల మందికిపైగా నిర్వాసితులు రిజర్వాయర్ గర్భంలో ఉన్నారు. వాళ్లంతా ఊళ్లు, ఇళ్లూ వాకిళ్లూ వదిలి రావాలంటే వారికి ప్యాకేజీలు ఇవ్వాలి. అందరి జాబితాలు సిద్ధం చేసి.. అందరికీ న్యాయం చేయాలి. వారి త్యాగాలకు తగ్గట్టుగా సాయం చేయాలి. ఈ ప్రక్రియ అసలు సాగడం లేదు. అన్నీ కోల్పోయిన నిర్వాసితులు ఇప్పుడు ప్యాకేజీల జాబితాల్లో పేర్ల కోసం లంచాలు ఇచ్చుకునే స్థితికి అక్కడ పాలకపక్ష నేతలు తెచ్చారు. కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. ఇటీవల ముంపు గ్రామాల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పర్యటించారు. వారి సమస్యలు కళ్లారా చూశారు. ఏ ఊరు వెళ్లినా తమకు అన్యాయం జరుగుతోందని, నిర్వాసితులుగా గుర్తింపు కోసం, జాబితాల్లో పేర్ల కోసం పోరాడాల్సి వస్తోందని చెబుతున్నారు. అదే గ్రామంలో ఉన్నా కూడా నిర్వాసితుడిగా కాగితాలపై ఎక్కడానికి పెద్దఎత్తున కష్టపడాల్సి వస్తోంది. మూడేళ్ల క్రితం 7,300 మందిని ఖరారు చేశారు. మళ్లీ ప్రకటించిన జాబితాల్లో 4,600 మందే ఉన్నారు. మిగతా వాళ్లు ఏమయ్యారన్నది ప్రశ్నార్థకంగా మారింది. దీనిపై గ్రామాల్లో అలజడిగా ఉంటే ఇవేవీ పాలకపక్ష నేతలకు పట్టడం లేదు. పైగా నిర్వాసితుల నుంచి డబ్బులు వసూలు చేసి.. కొంత అధికారులకు ఇచ్చి కొంత నేతలు నొక్కేస్తున్నారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికీ నిర్వాసితులపై దృష్టి సారించిన పరిస్థితి కనిపించడం లేదు. ఎంత వీలైతే అంత తగ్గించేందుకే కసరత్తు సాగుతోంది. కొందరు లోయ గ్రామాల నిర్వాసితులు తెలుగుదేశం యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి నేతృత్వంలో తెలుగుదేశం అధినేత చంద్రబాబును కలిశారు. తానే శంకుస్థాపన చేసిన వెలిగొండ ప్రాజెక్టుకు అధికారంలోకి రాగానే తానే ప్రారంభిస్తామని చంద్రబాబు తనను కలిసిన వారితో చెప్పారు. దీనిపై వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి విమర్శలు చేశారు. వెలిగొండను చంద్రబాబు పూర్తి నిర్లక్ష్యం చేశారని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారో చెప్పాలన్నారు. మంత్రి ఆదిమూలపు సురేష్ కూడా దీనిపై స్పందించి చంద్రబాబుపై ఆరోపణలు చేశారు. దీంతో మళ్లీ తెలుగుదేశం నేతలు స్పందించారు. మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తమ హయాంలో అటవీశాఖ అనుమతులు ▶ 2లో

బాల్యవివాహాలు జరిగితే

పోక్సో చట్టం కింద కేసు

- 13 ఏళ్ల బాలిక గర్భం దాల్చడమేంటి?
- ఇలాంటి పరిస్థితులు చూసి అధికారులు సిగ్గుపడాలి..
- అధికారుల పనితీరుపై కలెక్టర్ విజయకృష్ణన్ ఆగ్రహం

మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాల్యవివాహాలు జరిగితే తక్షణమే పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేయాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. 43 కేజీల బరువున్న 13 ఏళ్ల బాలిక గర్భిణీగా ఉండటం, 16 ఏళ్ల వయస్సున్న మరో బాలిక గర్భం దాల్చడంపై కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. బాల్యవివాహాలు జరుగుతుంటే సంబంధిత ప్రాంతంలోని సచివాలయాల సిబ్బంది నమోదు చేయడంలో విఫలమయ్యారని మండిపడ్డారు. ఇలాంటి పరిస్థితులను చూసి అధికారులు సిగ్గుపడాలన్నారు. బాల్య దశలోనే వివాహాలు చేసుకొని గర్భిణులైన వారితో సోమవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. బాలికల జీవితాలను నాశనం చేసే బాల్యవివాహాలను నిర్మూలించాలని కలెక్టర్ చెప్పారు. బాలికల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత మహిళాశిశు సంక్షేమశాఖ అధికారులదేనన్నారు. సమాజానికి మేలుచేయడం మానేస్తే బాలల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందన్నారు. కౌమార దశలోని కిశోరబాలికలు గర్భిణులుగా మారడంతో రక్తహీనత, పోషణ లోపానికి గురౌతున్నారని కలెక్టర్ ఆవేదన వ్యక్తంచేశారు. అత్యంత ప్రమాదకర స్థాయిలో వారి ఆరోగ్యపరిస్థితి ఉండటంపై ఆరాతీశారు. అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏ.ఎన్.ఎమ్.లు, మహిళా పోలీసుల పర్యవేక్షణ లేకపోవడంతోనే కౌమారదశ బాలికలు ప్రమాదం అంచులో ఉన్నారని తెలిపారు. బాల్య వివాహాలకు డ్రాపవుట్స్ మరో కారణమని కలెక్టర్ చెప్పారు. అధికారులు, సిబ్బంది చేతగానితనం వల్ల బాలికల భవిష్యత్తు నిర్వీర్యమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బాపట్ల జిల్లాలో బాల్యదశలోనే గర్భిణులుగా నమోదైన 30 సచివాలయాల పరిధిలోని అధికారులు, సిబ్బందితో కలెక్టర్ సమీక్షించారు. అధికారులు, సిబ్బంది బాధ్యతగా పనిచేయకపోతే చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని మందలించారు. బాపట్ల నూతన జిల్లాగా ఆవిర్భవించిన ఏప్రిల్ నాలుగు నుంచి జిల్లాలో జరిగిన వివాహాలపై సర్వే చేయాలన్నారు. వివాహాలు చేసుకున్న వారి ఆధార్ కార్డులను పరిశీలించి ఆన్‌లైన్లో పక్కాగా నమోదు చేయాలని సచివాలయాల సిబ్బందిని ఆదేశించారు. బాల్య దశలో గర్భిణీలైన వారి ఆరోగ్య పరిస్థితి ఆధారంగా సంబంధిత సి.డి.పి.ఒ.లకు షోకాజ్ నోటీసులు ▶ 2లో

'గడపగడపకూ..'లో

ఇద్దరు ఎమ్మెల్యేల వెనుకబాటు

పనితీరు మార్చుకోకపోతే టిక్కెట్ ఇచ్చేది లేదన్న సీఎం జగన్

మాట్లాడుతున్న సిఎం జగన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా, ఒంగోలు

ప్రకాశం జిల్లాలో ఇద్దరు ఎమ్మెల్యేలు 'గడపగడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో వెనుకబడి ఉన్నారని, వారు పనితీరు మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ఇచ్చేది లేదని పార్టీ అధినేత జగన్ హెచ్చరించారు. సోమవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంపై తాడేపల్లిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి జగన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌ఛార్జిల పనితీరుపై చేసిన సర్వే నివేదికపై జగన్ మాట్లాడారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో తక్కువ రోజులు తిరిగిన పలువురు ఎమ్మెల్యేల వివరాలను వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 20 మంది వరకు వెనుకబడి ఉండగా వారిలో ప్రకాశం జిల్లాలోని గిద్దలూరు, దరిశి ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, మద్దిశెట్టి వేణుగోపాల్ ఉన్నారు. ఈ జాబితాలో ఇటీవల పర్చూరు ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టిన ఆమంచి కృష్ణ మోహన్ పేరు ఉన్నా.. ఆయన ఇటీవలే బాధ్యతలు చేపట్టడంతో వెనుకబాటు విషయాన్ని సిఎం సీరియస్‌గా తీసుకోలేదని తెలిసింది. ఈ కార్యక్రమం ప్రాధాన్యత గురించి గతంలో హెచ్చరించినా ఇప్పటికీ పనితీరు మెరుగు పరుచుకోని ఎమ్మెల్యేలను నిర్లక్ష్యం వద్దని గట్టిగా చెప్పినట్లు తెలిసింది. మార్చి 18 నుంచి 'మా భవిష్యత్తు నువ్వే జగన్' పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహించే విషయమై ఈ సమావేశంలో ప్రత్యేకంగా సిఎం మాట్లాడారు. ఇందుకోసం పార్టీ కన్వీనర్లు, సచివాలయ సమన్వయకర్తలకు శిక్షణ ఇవ్వనున్నారు. పలు నియోజకవర్గాల్లో పెండింగ్‌లో ఉన్న గహ సారథులు, కన్వీనర్ల నియామకం ఈ లోపు పూర్తి చేయాలని, వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలని సీఎం జగన్ దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. బాపట్ల జిల్లాలో పర్చూరు మినహా ఐదు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు పార్టీ అధినేత నిర్దేశించిన మేరకు గడపగడపకూ.. కార్యక్రమం, గృహసారథులు, కన్వీనర్ల నియామకాలు పూర్తి చేశారు. ఉమ్మడి ప్రకాశంలో గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికలు ముగిసేవరకు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.

విచారణ నిర్వహిస్తున్న డిఎల్‌పిఒ పద్మావతి(ఫైల్)

అవినీతి లెక్క తేలేనా..?

విచారణలో బయటపడుతున్న అక్రమాలు

ప్రజాశక్తి- నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు పంచాయతీలో భారీస్థాయిలో అవినీతి చోటు చేసుకున్నట్లు గ్రామానికి చెందిన జె.జయంతి బాబు జిల్లా కలెక్టరుకు పలుమార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు డిఎల్‌పిఒ విచారణ జరిపారు. విచారణలో సుమారు రూ.40 లక్షల మేర అవినీతి జరిగినట్లు తేటతెల్లమైంది. విచారణకు పంచాయతీ గుమస్తా వెంకటేశ్వర్లు, కార్యదర్శి శ్రీనివాసరావు హాజరు కాగా అప్పటి ఇఒఆర్‌డి ఆనందసత్యపాల్ హాజరు కాలేదు. సర్పంచిని కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. గుమస్తా మర్రి వెంకటేశ్వర్లు గ్రీన్ అంబాసిడర్లు లేకుండా ఉన్నట్లుగా చూపి రూ. 6, 87,885 రూపాయలు డ్రా చేసి తన సొంతానికి వినియోగించుకున్నట్లు నిర్ధారించారు. ఇంటిపన్నుల పేరుతో వసూలు చేసిన రూ. 89,939 రూపాయలు ట్రెజరీకి జమచేయలేదని గుర్తించారు. ఈనెల 8న చలానా ద్వారా 6,87,885 రూపాయలు టెజరరీలో జమ చేశాడు. ప్రస్తుతం వెంకటేశ్వర్లు సస్పెషన్‌లో ఉన్నాడు. 3-04-21 నుంచి 2-09-2022 వరకూ కార్యదర్శిగా పనిచేసిన శ్రీనివాసరావు హయాంలో14వ ఆర్థిక సంఘం నిధులు రూ.14.06 లక్షలు, 15వ ఆర్థిక సంఘానికి సంబంధించిన రూ.7.88 లక్షలు, జనరల్ పండ్‌కు సంబంధించిన నిధులు కలిపి మొత్తం రూ. 31 లక్షలు గోల్ మాల్ అయినట్లు విచారణలో తేలింది. ఈ మేరకు శ్రీనివాసరావుకు అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అధికారుల విచారణలో పూర్తి వివరాలు తెలియాల్సిఉంది.

'వెలిగొండ'పై రాజకీయ రాద్ధాంతం..

(మొదటిపేజీ తరువాయి)

తెచ్చామన్నారు. తెలుగుదేశం హయాంలో చేసిన పనులను వివరించారు. తర్వాత పదేళ్ల కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, ఎందుకు పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు. ఇలా ఇప్పుడు రెండు పార్టీల నేతలూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. నాలుగేళ్లలోనూ ప్రస్తుతం అధికారంలో ఉన్న వైసిపి నేతలు కూడా దీనిపై పెద్దగా చేసిందేమీ లేదు. గత ప్రభుత్వంలో కొనసాగుతున్న సొరంగం పనులను ఇప్పుడు పూర్తి చేశారు. అంతకుమించి ఏమీ జరగలేదు. నిర్వాసితులదే ఇప్పుడు పెద్ద ఎజెండా. దాన్ని పూర్తిగా వదిలేశారు. పాలకపక్ష నేతలకు పట్టలేదు. నిర్వాసితుల పక్షాన పోరాడాలనే ఆలోచన కూడా తెలుగుదేశం నేతలకు లేదు. నిర్వాసితులు సంఘంగా ఏర్పాటై అప్పట్లో ఆర్డీవో ఆఫీసు వద్ద పోరాటాలు చేశారు. వీరికి సిపిఎం అండగా ఉంది. ఇప్పుడూ నిర్వాసితులు ప్యాకేజీల కోసం ఆందోళన చేయాల్సి వస్తోంది. మంత్రి ఆదిమూలపు సురేష్, టిడిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి ఈ వారంలోనే వెలిగొండను సందర్శించారు. ఈ ఏడాది దీన్ని ప్రారంభిస్తామన్నారు. నిర్వాసితులకు రావాల్సిన ప్యాకేజీలపై చర్చే లేదు. దీనిపై రాజకీయ కోణంతోనే నేతలున్నారే తప్ప నిజంగా అక్కడ అన్యాయం జరిగే నిర్వాసితుల కోసం నోరువిప్పడం లేదు. ఇప్పటికైనా రాజకీయ రాద్ధాంతానికి తెరదించాలి. వెలిగొండ కోసం సర్వం కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూడాల్సిన అవసరం ఉంది.

బాల్యవివాహాలు జరిగితే పోక్సో చట్టం కింద కేసు

(మొదటిపేజీ తరువాయి)

జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భవిష్యత్తులో బాపట్ల జిల్లాలో బాల్య వివాహాలు ఉండరాదని హెచ్చరించారు. మహిళాశిశు సంక్షేమ, వైద్య ఆరోగ్యశాఖ అధికారుల పనితీరు బాగోలేదని కలెక్టర్ తీవ్రంగా అసంతప్తి వ్యక్తం చేశారు. కాగితాలపై లెక్కలు చూపడం మాని క్షేత్రస్థాయిలో వాస్తవికతను నమోదు చేయాలని కలెక్టర్ పలు సూచనలు చేశారు. సమాజంలో మార్పు వచ్చేలా వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఏ.ఎన్.ఎమ్.లు ప్రజలను చైతన్య పరచాలన్నారు. సమావేశంలో మహిళా శిశు సంక్షేమశాఖ పీడీ కె.ఉమ, వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ విజయమ్మ, సి.పి.ఓ. జి.భరత్, డి.ఎల్.డి.ఓ.లు, ఐ.సి.డి.ఎస్. సి.డి.పి.ఓ.లు, సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఏ.ఎన్.ఎమ్.లు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, RANGA LAXMAMMA DUGGA, W/o MUSALA REDDY DUGGA, R/o: 5-70, Akaveedu(v),Racherla (m), Prakasam(dt), Andhra Pradesh - 523372 have changed my name to RANGA LAKSHMAMMA DUGGA for all purposes..

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు

OS No :117/2022

శ్రీ ఊరా ట్యాంక్ కాకుటూరివారిపాలెం.....ప్లైంటిఫ్

వర్సెస్

మాటూరు వెంకట్రావు .... డిఫెండెంట్

To

మాటూరు వెంకట్రావు తండ్రి వెంకటేశ్వర్లు,
నివాసం కాకుటూరువారిపాలెం,టంగుటూరు
మండలం ప్రకాశం జిల్లా

పై దావా లోని వాది మీపై దావా దాఖలు చేయగా నీ నోటీసు నిమిత్తం తేదీ 23-02-2023 కి వాయిదా అయి వున్నది కావున నీకు ఏమైనను ఆక్షేపణలు వున్న యెడల పై కోర్టు వారి ఎదుట ఆరోజు ఉదయం 10.30 ని ల కు స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియజేసుకునవలెను లేనియెడల నీ పరోక్షమున తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
చింతం వెంకటరామిరెడ్డి
వాది తరపు న్యాయవాది,
ఒంగోలు
సెల్ : 9440502877

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఓ.యస్. నెం. 827/2022

బిట్వీన్:
గొరికపూడి మహాలక్ష్మి వగైరా -వాదులు
ఎదిరి
గొశెపిలుపు -ప్రతివాది

టు,
గొశె పిలుపు, తండ్రి ప్రేమయ్య, చర్చి దగ్గర,
పోతుమర్రు గ్రామము, వేమూరుమండలం,
బాపట్ల జిల్లా

పై నెంబరు దావాలో మీకు శ్రీకోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టు వారు ఆర్డరు వేస్తు ది. 06-03-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం.10.30. ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీకోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా: 06-03-2023

ఎమ్. శ్రీనాథ్‌రెడ్డి
ఎ. విజయకుమారి
వాది తరపు అడ్వకేట్స్,
తెనాలి. సెల్ నెం.:9885461238

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు

OS No : 137/2022

శ్రీ అంకమ్మ తల్లి దేవస్థానం కాకుటూరివారిపాలెం
...... ప్లైంటిఫ్

వర్సెస్

మాటూరు వెంకట్రావు .... డిఫెండెంట్

To

మాటూరు వెంకట్రావు తండ్రి వెంకటేశ్వర్లు ,నివాసం
కాకుటూరు వారి పాలెం ,టంగుటూరు మండలం
ప్రకాశం జిల్లా

పై దావా లోని వాది మీపై దావా దాఖలు చేయగా నీ నోటీసు నిమిత్తం తేదీ 27-02-2023 కి వాయిదా అయి వున్నది కావున నీకు ఏమైనను ఆక్షేపణలు వున్న యెడల పై కోర్టు వారి ఎదుట ఆరోజు ఉదయం 10.30 ని ల కు స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియజేసుకునవలెను లేనియెడల నీ పరోక్షమున తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
చింతం వెంకటరామిరెడ్డి
వాది తరపు న్యాయవాది,
ఒంగోలు
సెల్ : 9440502877

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS: GUNTUR
DISPUTE No. 116 of 2022

Between :
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd.,
Station Road, Tenaji ....Disputant
and
Mr. N.Satish and others....... Opponents

OPPONENT -1
Mr. Nallamalli Satish S/o Venkateswarlu
Prop: Mis Amaravathi Tiffin & Tea Center
Near Andhra Bank, M G Road, Bapatla Po & Mdl., Guntur Dist.

OPPONENT-6
Mr. Nallamalli Naga Raju
S/o Venkateswarlu, D.No.32-37-3,
Water Tank Road, Machavaram,
Vijayawada, Krishna Dist.

Whereas the above named Disputant filed the above Dispute against y eb for recovery of a sum of Rs.1,97,161.00 for notice of vou that you are her required to appear before the Deputy Registrar of Chits, Guntur on 21-02-2023 at 11.00 a.m. either personally of through an advocate and for your defence objections. Ifyou fail to attend the office of the DeputyRegistrar of Chits on that day the matter will be heard and decided exparty basis on the material available.

(By order of the Deputy Registrar of Chits)

BMSD PRASAD
ADVOCATE, TENALI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS: GUNTUR
DISPUTE No. 84 of 2022

Between:-
M/s Margadarsi Chit Fund Pvt. Ltd.,
Station Road, Tenali ... Disputant
and
Mr. L V Siva Rama Krishna and Others
... Opponents

OPPONENT -2
Mr. Kanna Veera Raghavaiah S/o Naga Punnaiah Prop: M/s SVN Sea Foods, D.No.6-10-19/1, 13th Ward, Opp: ABR Degree College, Repalle PO & Mdl., Guntur Dist.

OPPONENT-6
Mr. Chennu Venkata Rao, S/o Kanaka Rao, Prop: M/s SKT Sea Foods, D.No. 10-14-16/1, 14th ward Paruchurivari Street, Repalle Po & Mdl., Guntur Dist.

Whereas the above named Disputant filed the above Dispute against you for recovery of a sum of Rs.4,62,839.00 for notice of you that you are hereby required to appear before the Deputy Registrar of Chits, Guntur on 21-02-2023 at 11.00 a.m. either personally of through an advocate and for your defence / objections. If you fail to attend the office of the DeputyRegistrar of Chits on that day the matter will be heard and decided exparty basis on the material available.

(By order of the Deputy Registrar of Chits)

BMSD PRASAD
ADVOCATE, TENALI

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ. 478/2022
ఇన్
ఓ.ఎస్. 2/19

కొల్లి శైలకుమారి ... పిటీషనరు/వాది

వర్సెస్

వడ్లమాని వెంకటనారాయణమ్మ
...... రెస్పాండెంట్/ప్రతివాది

టు,
వడ్లమాని వెంకటనారాయణమ్మ,
భర్త: వెంకటేశ్వర్లు, నివాసం: ఇంటి నెం: 13-10,
ఖాజీవీధి,కంభం గ్రామం మరియు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఐ.ఎ. 478/2022 ఇన్ ఓ.ఎస్. 2/2019 అను పిటీషను రెస్పాండెంట్‌పై ఫైనల్ డిక్రీ కొరకు దాఖలు చేసినారు. సదరు ఐ.ఎ. 478/2022లో కోర్టు వారు నోటీసులు జారీ చేయగా ముట్టని కారణంగా పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు ఇచ్చినారు. కావున మీరు తేదీ: 24-03-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా: 24-03-2023 ఇ.శారద
మార్కాపురం అడ్వకేట్, మార్కాపురం

CHANGE OF NAME

I, SUHASINI REDDY, W/o. BALAKRISHNA REDDY DUGGA, R/o: 5-70, Akaveedu(v), Racherla (m), Prakasam (dt), Andhra Pradesh - 523372 have changed my name to SOMA SUHASINI for all purposes.

మహారాజశ్రీ మార్కాపురం ఆరవ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

ఎ.ఎస్. నెం: 83/2019

పేరూరి నీరజ .... అప్పిలెంట్

వర్సెస్

పేరూరి సుబ్బరత్నం మరియు ఇతరులు
.... రెస్పాండెంట్లు

టు,
ఆర్4) పేరూరి మయూరి
తండ్రి: పోలేశ్వరరావు, వయసు: 35 సం॥లు,
ఆంజనేయస్వామి ఎదురు లైను, విశ్వనాథపురం
పొదిలి గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.
ఆర్5) షేక్ సౌకత్
తండ్రి: గౌస్, వయసు: 50 సం॥
డోర్ నెం: 9/248/1, 2వ లైన్, విశ్వనాథపురం
పొదిలి గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు అప్పీలు దావాను అప్పిలెంట్, రెస్పాండెంట్ల మీద అప్పీలు దావా వేసియున్నారు. తేదీ: 28-06-2019న సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, దర్శి. ఓ.ఎస్. 82/2013 డిక్రీ మీద అప్పిలెంట్ రెస్పాండెంట్లు నెం: 4 మరియు నెం: 5 అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నుంచి అప్పీలు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్నారు. కావున కోర్టు వారు మీకు (ఆర్4, ఆర్5) అప్పీలు నోటీసులు పేపరు ప్రకటన ద్వారా జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున వాయిదా 28-02-2023వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై ఎటువంటి ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపు కొనవలసినది. లేనిచో మీ పరోక్షమందు విమర్శ చేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 28-02-2023 **మధిరె శ్రీరామిరెడ్డి**
మార్కాపురం అడ్వకేట్, మార్కాపురం

మహారాజశ్రీ మార్కాపురం ఆరవ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

ఐ.ఎ. నెం: 418/2019
ఇన్
ఎ.ఎస్. నెం: 83/2019

పేరూరి నీరజ .... అప్పిలెంట్

వర్సెస్

పేరూరి సుబ్బరత్నం మరియు ఇతరులు
.... రెస్పాండెంట్లు

టు,
ఆర్4). పేరూరి మయూరి
తండ్రి: పోలేశ్వరరావు, వయసు: 35 సం॥లు,
ఆంజనేయస్వామి ఎదురు లైను, విశ్వనాథపురం
పొదిలి గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.
ఆర్5). షేక్ సౌకత్
తండ్రి: గౌస్, వయసు: 50 సం॥
డోర్ నెం: 9/248/1, 2వ లైన్, విశ్వనాథపురం
పొదిలి గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు అప్పీలు దావాను అప్పిలెంట్, రెస్పాండెంట్ల మీద అప్పీలు దావా మరియు స్టే కొరకు పిటీషన్ దాఖలు చేసియున్నారు. తేదీ: 28-06-2019న సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, దర్శి. ఓ.ఎస్. 82/2013 డిక్రీ మీద అప్పిలెంట్ రెస్పాండెంట్లు నెం: 4 మరియు నెం: 5 అయిన మీకు ఐ.ఎ నెం: 418/2019 నందు మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నుంచి అప్పీలు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్నారు. కావున కోర్టు వారు మీకు (ఆర్4, ఆర్5) ఐ.ఎ. నెం: 418/2019 నోటీసులు పేపరు ప్రకటన ద్వారా జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున వాయిదా 28-02-2023వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై ఎటువంటి ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపు కొనవలసినది. లేనిచో మీ పరోక్షమందు విమర్శ చేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 28-02-2023 **మధిరె శ్రీరామిరెడ్డి**
మార్కాపురం అడ్వకేట్, మార్కాపురం

ప్రజాశక్తి 3
మంగళవారం 14 ఫిబ్రవరి 2023

రాళ్లవాగు రిజర్వాయర్ నిర్మించరా?

ప్రజాశక్తి-అర్థవీడు

అర్థవీడు మండలంలోని రాళ్ల వాగు రిజర్వాయర్ అర్థవీడుకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉంది. 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ఫేజ్-1 పనుల కింద, అలాగే అర్థవీడు రాళ్లవాగు రిజర్వాయర్ ప్రాజెక్టు ఫేజ్-2 పనుల కింద శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోవడం ప్రజలందరికీ తెలిసిన విషయమే. శంకుస్థాపన చేసిందే గాని పనులు మొదలు కాలేదు. ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం ఆంధ్రాలో తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు కూడా రాళ్లవాగు ప్రాజెక్టును పట్టించుకోలేదు. రాళ్లవాగు ప్రాజెక్టు రిజర్వాయర్ పనులు నానుస్తూ ఉండగా 2019లో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం

రాళ్లవాగు కోసం నిర్మించిన రాతికత్తువ

వచ్చిన తర్వాత హైదరాబాదులోని మెగా కన్‌స్ట్రక్షన్ కంపెనీకి పనులు కాంట్రాక్టు ఇచ్చారు. మెగా కన్‌స్ట్రక్షన్ నుంచి సబ్ కాంట్రాక్టర్ పనులు పొందిన గుత్తేదారు భూమిలో బేస్మెంటు కట్టి రాళ్ల కత్తువ కట్టారు. రాళ్లవాగు రిజర్వాయర్ ప్రాజెక్టు రూ.25 కోట్ల బడ్జెటు అంచనా, గుత్తేదారు చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో రిజర్వాయర్ పనులు అర్థాంతరంగా ఆగిపోయాయని ప్రజలు అంటున్నారు. రాళ్లవాగు రిజర్వాయర్ నిర్మాణం పూర్తయితే అంకభూపాలెం, పాపినేనిపల్లి, నారాయణపల్లి, అర్థవీడు, సీమలేటిపల్లి, దొనకొండ, వీరభద్రపురం, కొత్తూరు, అయ్యవారిపల్లె, మద్దలమడక, చింతమెల్లెలపాడు, కందుకూరు మొదలగు 10 గ్రామాల పంట పొలాలు సస్యశ్యామలంగా మారుతాయి. వేసవికాలం మొదలు కావడంతో ఎండలు ముదిరి భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. ప్రభుత్వం నుంచి పనులు పొందిన గుత్తేదారు ఇకనైనా రాళ్లవాగు రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేయాలని ప్రజలు, రైతులు జగనన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

మోటార్ సైకిల్ దొంగ అరెస్ట్

ప్రజాశక్తి-శింగరాయకొండ

భార్య మీద అలిగి, మద్యానికి అలవాటుపడి, మోటారు సైకిళ్లు దొంగతనం చేస్తున్న ఆ వ్యక్తి చివరకు పోలీసులకు పట్టుబడ్డాడు. వివరాలిలా ఉన్నాయి.. శింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిధి మూలగుంటపాడు అమరావతి రోడ్‌లో ఈ నెల 9వ తేదీన హీరో గ్లామర్ మోటార్ సైకిల్ గుర్తు తెలియని దొంగలు దొంగలించారని అందిన ఫిర్యాదు మేరకు శింగరాయ కొండ ఎస్ఐ ఫిరోజా ఫాతిమా కేసు నమోదు చేశారు. శింగరాయకొండ సిఐ డి రంగనాథ్ పర్యవేక్షణలో తన సిబ్బందితో మోటార్ సైకిల్ దొంగను అదుపులోకి తీసుకున్నారు. శింగరాయ కొండలో దొంగలించిన మోటార్ సైకిల్‌ను, కావలి రైల్వేస్టేషన్ వద్ద దొంగలించిన మోటార్ సైకిల్‌ను నిందితుడి నుంచి స్వాధీనపరుచుకున్నారు. నిందితుడిని కందుకూరు కోర్టులో హాజరు పరిచారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు

అరెస్ట్ చూపుతున్న పోలీసులు

మండలం, వాసవి గ్రామానికి చెందిన కరణం ప్రసాద్ అనే వ్యక్తి తన భార్యపై అలిగి మద్యానికి బానిసయ్యాడు. నేరాలకు అలవాటుపడి మోటార్ సైకిళ్ల దొంగతనానికి అలవాటు పడ్డాడు. దొంగను పట్టుకున్నందుకు ఎస్ఐ మొహమ్మద్ ఫిరోజా ఫాతిమాను, ఆమె సిబ్బందిని సిఐ డి రంగనాథ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ షేక్ మహబూబ్ బాషా, కానిస్టేబుళ్లు మహేష్, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

రోడ్డు దాటి వెళుతున్న వెల్డింగ్ షాప్ నిర్వాహకుడిని ద్విచక్ర వాహనదారుడు ఢీకొనడంతో మృతి చెందిన సంఘటన సోమవారం మండల పరిధిలోని గుళ్లపల్లి గ్రామంలో జరిగింది. మండల పరిధిలోని నడింపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అనగానివారిపాలెం గ్రామానికి చెందిన అనగాని మంగారావు (59) గుళ్ళపల్లిలో వెల్డింగ్ షాపు నిర్వహిస్తూ ఉండగా, సోమవారం ఉదయం 216 జాతీయ రహదారిని దాటి వెళుతూ ఉండగా రేపల్లె వైపు నుంచి చుండూరు వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. మృతుని భార్య అనగాని రత్నకుమారి ఫిర్యాదు మేరకు చెరుకుపల్లి ఎస్ఐ కొండారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

మృతిచెందిన మంగారావు

విద్యాదాత వెంకటేశ్వరరెడ్డికి నివాళి

ప్రజాశక్తి-చీరాల

పట్టణంలోని విఠల్ నగర్‌లో ఎస్ఏఆర్ఆర్ఎమ్ హైస్కూల్ ప్రాంగణంలో పాఠశాల వ్యవస్థాపకులు ఆరే వెంకటేశ్వర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వెంకటేశ్వరరెడ్డి విగ్రహానికి పాఠశాల ప్రెసిడెంట్ అంజమ్మ, ఉపాధ్యాయులు కలసి పూలమాలవేసి నివాళి అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరాంజనేయులు మాట్లాడుతూ చదువుకు దూరంగా ఉన్న ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని రైల్వే గేట్‌కు అవతల పాఠశాల నెలకొల్పి ఎంతోమందికి విద్యను అందించిన గొప్ప విద్యాదాత వెంకటేశ్వర్‌రెడ్డి అని కొనియాడారు. ఎంతోమంది విద్యార్థులు

మాట్లాడుతున్న హెచ్‌ఎం వీరాంజనేయులు

పాఠశాలలో విద్యను అభ్యసించి నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే వెంకటేశ్వరరెడ్డి చలవేనని గుర్తు చేశారు. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు కూడా చక్కగా చదువుకొని పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజిరెడ్డి, శ్రీనివాసరావు, నాగమల్లేశ్వరి, ప్రభాకర్‌రెడ్డి, చందన తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు మండలంలో ఏలూరి పర్యటన

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పర్చూరు మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండలంలోని అన్నంభొట్లవారిపాలెం, అడుసుమల్లి, తిక్కరాజుపాలెం, గొల్లపూడి, భూషాయిపాలెం, చెరుకూరు గ్రామాల్లో పలువురిని పరామర్శించారు. ఇటీవల మృతిచెందిన అన్నంభొట్లవారిపాలెం గ్రామానికి చెందిన ఎంపిటిసి భర్త చెన్నుపాటి వెంకటేశ్వర్లు దశదిన కర్మలో పాల్గొన్నారు. అనంతరం కార్యకర్తలతో మాట్లాడారు. వైసీపీ పాలనలో అభివృద్ధి లేదని, ప్రభుత్వ పథకాలను కూడా నిలిపివేసి అన్ని రంగాలను ప్రభుత్వం కుప్పకూల్చిందన్నారు. వైసిపి ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రం పదేళ్లు వెనక్కుపోయిందన్నారు. రకరకాల పన్నులు వేస్తూ ప్రజల నడ్డి విరిస్తూ మధ్య తరగతి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు షేక్ షంషుద్దీన్, కార్యదర్శి కొరిటాల సురేష్, ఎంపిటిసి సభ్యులు కె రవిచంద్ర, మండల మాజీ అధ్యక్షులు మానం హరిబాబు, చిననందిపాడు సర్పంచ్ వెంకటశివ, కార్యనిర్వాహక కార్యదర్శి జమాలుద్దీన్, నరేంద్ర, దాసరి ఉషారాణి, అంకమ్మ చౌదరి, నాయుడు శ్రీనివాసరావు, ఆదినారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భూషాయిపాలెంలో పర్యటిస్తున్న ఏలూరి

మహాశివరాత్రికి ముస్తాబవుతున్న త్రిపురాంతకేశ్వర ఆలయాలు

ప్రజాశక్తి-త్రిపురాంతకం

త్రిపురాంతకం మండలంలో ప్రఖ్యాత ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం అయినా త్రిపురాంతకం ఆలయాలలో ఈనెల 16 నుంచి 22 వరకు మహాశివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో తిరునాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పలు శాఖల అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఆలయానికి వచ్చే భక్తులు ప్రదక్షణలు చేసేందుకు వీలుగా పిచ్చి ముళ్ళకంప ను గడ్డిని తొలగించారు. ఘాట్ రోడ్డుకు రెండు పక్కల పెరిగిన చిల్లకంపను గడ్డిని తొలగించడంతో రాకపోకలకు అనువుగా ఉన్నది. ఆలయ చరిత్రను వివరించేలా తూర్పు రాజగోపురం


ముస్తాబైన ముఖద్వారం

వద్ద నిర్మిస్తున్న గోడ పనులు పూర్తి కావచ్చాయి. భక్తుల రద్దీని నియంత్రించేలా ఆలయ వెలుపల వెనుక భారీ గేట్లు నిర్మిస్తున్నారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సత్రాల వద్ద నుంచి త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయం వరకు అదనపు విద్యుత్ లైన్లను చేస్తున్నారు. పాత స్తంభాలను తొలగించి కొత్త వాటికి తీగల బిగిస్తున్నారు. గ్రామం నుంచి బాల త్రిపుర సుందరి దేవి ఆలయం వరకు 110 ఫోకస్ 370 సాధారణ విద్యుత్ దీపాలను అమరుస్తున్నారు. ఆలయానికి రాకపోకలు సాగించే ఘాట్ రోడ్ ముఖ ద్వారం రాష్ట్ర పురపాలక మరియు పట్టణ అభివద్ధి శాఖ మాత్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ 31 లక్షల సొంత నిధులతో చేపట్టిన ముఖద్వారం పనులు పూర్తయ్యాయి. దేవతామూర్తుల విగ్రహాలతో చూడముచ్చటగా రంగులతో తీర్చిదిద్దారు. ఎంఎస్పీ కాలువపై ఉన్న స్నానఘట్టాల వద్ద పిచ్చి కంప చెట్లను తొలగించి శుభ్రం చేస్తున్నారు.

పది నిమిషాల్లో దొంగ పట్టివేత

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ పోలీసులు పది నిమిషాల్లో బంగారం చైన్ దొంగను పట్టుకొని శభాష్ అనిపించుకున్నారు. ఈ సంఘటన సోమవారం రాత్రి సింగరాయకొండలో జరిగింది. వినుకొండ నుంచి బెంగళూరుకు బస్సులో వెళ్తున్న వినీల అనే యువతి రాత్రిపూట కావటంతో మెడలో ఉన్న చైన్ తీసి పర్సులో పెట్టుకుంది. ఆ పర్సు బస్సులో కింద పడటంతో వెనక సీట్లో ఉన్న చెన్నైకి చెందిన మలవరల్ తన వ్యక్తి పర్సులో ఉన్న చైన్ తీసి సీటు వెనక వైపున సీటు లోపల దాచిపెట్టాడు. చైన్ పోయిన విషయం తెలుసుకున్న యువతి వెంటనే బస్సులో తోటి ప్రయాణికులతో పాటు ఆర్టీసీ డ్రైవర్‌కు తెలియజేయడంతో బస్సును సింగరాయకొండ పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకువచ్చి ఆపారు. సిఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్ఐ ఫిరోజా ఫాతిమా, ఏఎస్ఐ మహబూబ్ బాషా, ఎస్ఏ బేగ్ బస్సులో తనిఖీలు చేపట్టారు. చెన్నై చెందిన ఈ వ్యక్తిపై అనుమానం ఉండటంతో అతడిని విచారించారు. తానే తీశానని బస్సులో సీటు వెనక ఉందని వివరించాడు. బస్సును నిలుపుదల చేసి చూడగా 1:30 సవర్ల బంగారం చైను ఉంది. దానిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వినీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

పట్టుబడిన జూదరులతో ఎస్ఇబీ ఎస్ఐ, సిబ్బంది

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-జరుగుమల్లి

మండలంలోని చిరికూరపాడు గ్రామ పంట పొలాల్లో చెట్ల కింద పేకాట ఆడుతున్న వారిపై శింగరాయకొండ ఎస్ఇబి ఎస్ఐ దయాకర్ వారి సిబ్బంది సోమవారం దాడి చేశారు. ఈ దాడిలో 52 పేకాట కార్డు ముక్కలు, పేకాట ఆడుతున్న ఆరుగురిని, వారి నుంచి రూ.86,050 నగదు, ఏడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని, సీజ్ చేసినట్లు ఎస్ఇబి ఎస్ఐ దయాకర్ తెలిపారు. తదుపరి చర్యల నిమిత్తం జరుగుమల్లి పోలీసు స్టేషనుకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

ఎన్నికల నియమావళిపై అవగాహన

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చినందున ఇంకొల్లు మండలంలోని స్థానిక ఎంపీడీవో ఆఫీస్‌లో అన్ని పార్టీల నాయకులతో, గ్రామ విఆర్వోలు మరియు పంచాయతీ సెక్రటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మార్వో పి బ్రహ్మయ్య, ఎంపీడీవో సిహెచ్ కృష్ణ సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. అన్ని గ్రామాలలో పొలిటికల్ పార్టీ నేతల బొమ్మలకు మాస్కులతో పూర్తిగా కవర్ చేయాలని అలాగే పార్టీల ఫ్లెక్సీలను తొలగించాలని ఆదేశించారు. ఎన్నికల నియమావళి అనుసరించి పార్టీ నాయకులు కూడా అధికారులకు సహకరించాలని కోరారు.

నారాయణ దొర మృతికి సంతాపం

ప్రజాశక్తి-రేపల్లె

సీనియర్ న్యాయవాది జీవి నారాయణ దొర మృతికి రేపల్లె బార్ అసోసియేషన్ న్యాయవాదులు సోమవారం సంతాపం తెలుపుతూ కోర్టు విధులు బహిష్కరించినట్లు అసోసియేషన్ అధ్యక్షులు ఉదయ ప్రసాద్ కార్యదర్శి గిరిధర్ తెలిపారు. ఆయన మృతికి సంతాప సూచకంగా న్యాయవాదులు బార్ అసోసియేషన్ హాల్లో సమావేశమై రెండు నిమిషాలు మౌనం పాటించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. న్యాయవాదిగా నారాయణ దొర బార్ అసోసియేషన్‌కు చేసిన సేవలను పలువురు సీనియర్ న్యాయవాదులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బతుకుపై ఆరాటం.. ప్రమాదాలతో పోరాటం

వాహనాల్లో కిక్కిరిసి ప్రయాణిస్తున్న కూలీలు • చోద్యం చూస్తున్న అధికారులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఉపాధి పనులు అంతంతమాత్రంగానే సాగుతున్నాయి. మిర్చి కోత పనులు కొంచెం ముమ్మరంగా దొరుకుతున్నాయి. దీంతో యర్రగొండపాలేనికి చెందిన కూలీలు మిర్చి కోత కూలీలుగా రోజూ వందల సంఖ్యలో యర్రగొండపాలెం మండలంతో పాటు పక్క మండలాలైన పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల్లోని గ్రామాలకు ప్రతిరోజూ వందల సంఖ్యలో పనులకు వెళుతున్నారు. ఒక్కో ముఠాలో 80 నుంచి వంద మంది కూలీల దాకా ఉంటున్నారు. వీరందరినీ పనులకు తీసుకెళ్లి తీసుకొచ్చే బాధ్యత ముఠా మేస్త్రీలు తీసుకుంటారు. ఐతే వాళ్ల బాడుగలకు కక్కుర్తి పడి ఒక్కో ఆటోలో 30 నుంచి 25 మంది దాకా కుక్కి తీసుకెళుతున్నారు. అలాగే ప్రతి వాహనంలో సామర్ధ్యానికి రెండు రెట్లు అదనంగా కూలీలను ఎక్కించి తరలిస్తున్నారు. దీంతో ఏదైనా ప్రమాదం జరిగితే అధిక ప్రాణ నష్టం వాటిల్లనుంది. ఇటీవలనే త్రిపురాంతకం మండలం మిట్టపాలెం సమీపంలో జరిగిన ఆటో ప్రమాదంలో ఒకరు మృతిచెందగా పదిమంది కూలీలు గాయపడ్డారు. అలాగే అదే మండలంలోని దూపాడు వద్ద జరిగిన ప్రమాదంలో కూలీ మృతి చెంది మరో ఐదుగురికి గాయాలయ్యాయి. నిత్యం కుటుంబ పోషణ కోసం ప్రమాదమని తెలిసినా ప్రమాదకర ప్రయాణం చేస్తున్నారు. గత ఏడాది కూడా ఇదే సీజన్‌లో యర్రగొండపాలెం సమీపంలోనే ఘోర ప్రమాదం జరిగి ముగ్గురు కూలీలు మృతి చెందారు. 15 మంది గాయాలపాలై నేటికీ కోలుకోలేదు. పరిమితికి మించి వాహనాల్లో ఎక్కి ప్రయాణిస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా అధికారులు కూలీలకు అవగాహన కల్పించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణిస్తున్న కూలీలు

మార్చి 15 నాటికి గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-వేటపాలెం

మార్చి 15వ తేదీ కల్లా గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, మండల స్పెషల్ ఆఫీసర్ జె రాజదెబోరా అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశం హాలులో హౌసింగ్ రివ్యూ నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె హాజరయ్యి స్థానిక అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా జగనన్న కాలనీలలో గృహాలు పూర్తి చేసేందుకు క్షేత్రస్థాయిలో తీసుకొన్న యాక్షన్ ప్లాన్ గురించి ఎంపిడిఒ ఎంవిఎస్ శర్మ వివరించారు. మొత్తం 810 గృహాలకు 303 మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వాటిని ఉగాది కల్లా పూర్తి చేయడానికి యాక్షన్ ప్లాన్ అమలు విధానాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ సుబ్బారావు, పంచాయతీ సెక్రటరీలు పర్వం పూర్ణకుమారి, కె శివలీల, టి వెంకటేశ్వరరావు, ఎం శ్రీనివాసరావు, బాలిగ సురేంద్ర పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న డిడి రాజదెబోరా, మాట్లాడుతున్న ఎంపిడిఒ ఎంవిఎస్ శర్మ

పాలనను ప్రజల ముంగిటకే తెచ్చాం: మంత్రి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్ (అమృతలూరు)

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం నిజం చేస్తూ ప్రజల ముంగిటకే పాలన తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. సోమవారం అమృతలూరు మండలం ఇంటూరు గ్రామం 2వ సచివాలయం పరిధిలో జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయాల ద్వారా అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. గడప గడపకూ కార్యక్రమం ద్వారా అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, ప్రతి గడపలో సంతోషాలు వెల్లివిరిసేలా చూస్తామని భరోసా అందించారు. అనంతరం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించి, కరపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాపర్ల నరేంద్ర, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి వీరభద్ర శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ ప్రెసిడెంట్, ఎలవర్తి సురేష్, వేమూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బొల్లి ముంత ఏడుకొండలు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చందోలు డేవిడ్ విజయకుమార్, రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ ఓలేటి శివాజీ, సర్పంచ్ మొద్దు జీవమణి, ఎంపీటీసీ-1 తమ్ము వెంకటరెడ్డి, ఎంపీటీసీ-2 కే ఆనంద కుమారి, మాజీ సర్పంచ్ బట్టు మోషే, రాష్ట్ర లీగల్ సెల్ సెక్రెటరీ గుమ్మడి రవిరాజ్, మాజీ సర్పంచ్ కంభం శామ్యూల్, సొసైటీ ప్రెసిడెంట్ కాజా శంకర్‌రెడ్డి, దంతు కృష్ణారెడ్డి, భీమవరపు సాంబిరెడ్డి, దుండి రాఘవరెడ్డి, అవుతు ముత్తారెడ్డి, ఆర్ మోహన్‌రెడ్డి, కొల్లపూడి అశోక్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల పత్రాలను పంచుతున్న మంత్రి మేరుగ

జగనాసుర రక్తచరిత్ర

- తాడేపల్లి ప్యాలెస్‌లోనే వివేక హత్యకు డైరెక్షన్
- సోషల్ మీడియా ప్రతులను ప్రదర్శించిన వేగేశన నరేంద్ర వర్మ

ప్రజాశక్తి-బాపట్ల

వివేకానందరెడ్డి హత్య జరిగిన సమయంలో తాడేపల్లి ప్యాలెస్‌లో అనేక డ్రామాలు సృష్టించి ఆ నెపాన్ని టిడిపిపై మోపి రాజకీయంగా లబ్ది పొందాలనుకునే వారి కుట్రలు బట్టబయలవుతున్నాయని, బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. సోమవారం బాపట్ల టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. స్వయంగా వివేకానందరెడ్డి కూతురు, జగన్మోహన్‌రెడ్డి చెల్లెలే ఈ ప్రభుత్వం మీద నమ్మకం లేదని, ఈ కేసు దర్యాప్తును పక్క రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారంటే నిందితులను కాపాడటానికి ఈ ప్రభుత్వం ఎంతగా కృషి చేస్తోందో స్పష్టమవుతోందన్నారు. జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే వివేకానందరెడ్డి హత్య వెనుక పాలకపక్షం నేతల ప్రమేయంతోనే జరిగిందనే అంశం రాష్ట్ర ప్రజల్లో పెద్దఎత్తున చర్చ జరుగుతోందన్నారు. సోషల్ మీడియాలోనూ విస్తృతంగా ప్రచారం సాగుతోందన్నారు. సీబీఐ, కోర్టు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి నిందితులు ఎంతటి వారైనా శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి వైసిపి ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని నరేంద్రవర్మ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జగనాసుర రక్త చరిత్ర సోషల్ మీడియా ప్రతులను ప్రదర్శించారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొల్లపల్లి శ్రీనివాసరావు, దయాబాబు, ఫరీద్ మస్తాన్, అబ్రార్, విన్నకోట వీరయ్య నాయుడు పాల్గొన్నారు.

జగనాసుర రక్తచరిత్ర ప్రతులను ప్రదర్శిస్తున్న నరేంద్రవర్మ

విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షిస్తున్న డిఇఒ రామారావు

ప్రాథమిక విద్యే పునాది

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

ప్రభుత్వ పాఠశాలల్లో అందించే ప్రాథమిక విద్యయే చిన్నారుల విద్యకు పునాది అని బాపట్ల జిల్లా విద్యా శాఖాధికారి పివిజే రామారావు అన్నారు. సోమవారం బాపట్ల మండలం చుండూరుపల్లి ఈతేరు గ్రామాలలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల పఠనా సామర్థ్యాలు పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనం పథకం ద్వారా అందిస్తున్న భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల తరగతుల నిర్వహణ, హాజరు శాతం రికార్డులు తనిఖీ చేశారు. గుడ్లు, చిక్కీల నాణ్యత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఏవి నారాయణ, ప్రసన్న కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రొటేరియన్లు

పూసపాడు హైస్కూల్లో 'అల్లూరి జయహే'

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

'అల్లూరి జయహే' కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు 150వ జయంతి సందర్భంగా రోటరీ క్లబ్, చిలకలూరిపేట వారు స్వాతంత్య్ర సమర యోధుల విశేషాలను, అల్లూరి సీతారామరాజు జీవన విశేషాలను విద్యార్థులకు తెలియజేశారు. రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షుడు, సిఆర్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ తోటకూర వెంకటనారాయణ, ఈ పాఠశాల పూర్వ విద్యార్థి, రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షుడు, డిఆర్ఎం కాలేజ్ రిటైర్డ్ లెక్చరర్ దండ లక్ష్మీనారాయణ, పి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు పాఠశాల హెడ్‌మాస్టర్ కే శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి దండ లక్ష్మీనారాయణ పాఠశాల లైబ్రరీకి రూ.5,000 రూపాయలు పుస్తకాలు బహూకరించారు. విద్యార్థినీ విద్యార్థులు స్వాతంత్య్ర సంగ్రామ విశేషాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

బూచేపల్లి వెంకాయమ్మకు బొకే అందిస్తున్న డిఇఒ రమేష్

బూచేపల్లిని కలిసిన డిఇఒ రమేష్

ప్రజాశక్తి-చీమకుర్తి

ప్రకాశం జిల్లా విద్యాశాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన పిల్లి రమేష్ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మను, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం సాయంత్రం డిఇఒ రమేష్ స్థానిక బూచేపల్లి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ విద్యా సమస్యలు వెంటనే పరిష్కరించేలా కృషి చేయాలని సూచించారు. విద్యాభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తోందన్నారు.

త్రిపురలో శాంతియుత వాతావరణంలో ..

ఎన్నికలు నిర్వహించాలి : సిపిఎం

ప్రజాశక్తి - సంతనూతలపాడు రూరల్

త్రిపురలో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్‌కె. మాబు డిమాండు చేశారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో త్రిపుర ఎన్నికల సంఘీభావ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాబు మాట్లాడుతూ త్రిపురలో ఎన్నికలు ప్రజాస్వామ్య యుతంగా నిర్వహించడానికి కేంద్ర బలగాలు పంపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా పట్టించుకోడం లేదని తెలిపారు. గుజరాత్, అస్సాం నుంచి పోలీసుల తీసుకొని త్రిపుర ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఈ పాటికే త్రిపురలో సిపిఎం కార్యాలయాలు, కార్యకర్తలపై దాడులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ సంపదను మొత్తాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతుందని విమర్శించారు. పార్లమెంట్లో అదానీ ఆస్తులపై చర్చించమంటే బిజెపి ప్రభుత్వం ఎదురుదాడి చేస్తుందని విమర్శించారు. దేశంలో

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్‌కె.మాబు

ప్రత్యామ్నాయ విధానాలను వామపక్షాలు ముందుకు తీసుకెళ్తుంటే త్రిపురలో ఎలాగైనా మళ్లీ గెలవాలని బిజెపి నిర్బంధాన్ని ప్రయోగిస్తూ బూత్ లను కబ్జా చేస్తూ దాడులు ద్వారా గెలవాలని ప్రయత్నిస్తుందని ఆయన విమర్శించారు. త్రిపురలో శాంతియుతంగా ఎన్నికల నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తొలుత ముందుగా సుందరయ్య భవన్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకూ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బంకా సుబ్బారావు, నాయకులు నెరుసుల వెంకటేశ్వర్లు, కిలారి పెద్దబ్బాయి, షేక్ మస్తాన్, బివి.రమణారావు, బంకా పద్మ.అన్నవరపు శేషారావు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-సిఎస్‌పురం

కలకత్తాలో నిర్వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా మహాసభలు జయప్రదం కావాలని కోరుతూ స్థానిక ఎస్‌టి కాలనీ సమీపంలో సోమవారం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గుర్రం లక్ష్మయ్య మాట్లాడుతూ కూలీల సమస్యలపై వ్యవసాయ కార్మిక సంఘం నిరంతరం పోరాడుతున్నట్లు తెలిపారు. ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను కూలీలందరూ తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహులు, తిరుపతిరెడ్డి, కూలీలు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణలో నాయకులు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

'వెలిగొండ'ను ఏడాదిలో పూర్తి చేస్తామన్నారు

- నాలుగేళ్లుగా అడుగు ముందుకు పడలేదు
- మాజీ ఎమ్మెల్యే కందుల

ప్రజాశక్తి-మార్కాపురం

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు విషయంలో వైసిపి ప్రభుత్వం ఏమి చేయక పోగా టిడిపిపై బురద జల్లడం సరికాదని టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కందుల మాట్లాడారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసింది చంద్రబాబునాయుడేనన్నారు. అప్పట్లో రూ. 5 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అటవీశాఖ అనుమతులు కోసం చంద్రబాబు తీవ్రంగా కృషి చేశారన్నారు. 2008లో కేంద్ర అటవీ శాఖ నుంచి అనుమతి లభించినట్లు తెలిపారు. యర్రగొండ పాలెం నుంచి మాచర్ల మధ్యలో 20 కిలో మీటర్ల మేర రహదారి అభివృద్ధి చేసుకునేందుకు అటవీ అనుమతులు వైసిపి ప్రభుత్వం తెచ్చుకోలేక పోయిందన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏడాదిలోపు వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పలేదా అని ప్రశ్నించారు. నాలుగేళ్లు కావచ్చినా అతీగతి లేదన్నారు. వెలిగొండ మొదటి సొరంగం పూర్తయినా ఎందుకు నీరు ఇవ్వలేదని ప్రశ్నించారు. వెలిగొండ నిర్వాసితులకు ప్యాకేజీ ఇవ్వలేక నీరు ఇవ్వడం లేదన్నారు. వెలిగొండ ప్రాజెక్టు వాస్తవాలు చెప్పాలన్నారు. ప్రజలను మభ్య పెట్టేందుకు టిడిపిని బలహీనపరిచేలా మాట్లాడాలను కోవడం వైసిపి నేతల అవివేకమన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, టిడిపి ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి వెంకటసత్యనారాయణ, టిడిపి మండల అధ్యక్షుడు జవ్వాజి రామాంజులరెడ్డి, టిడిపి నాయకులు డి.మస్తానయ్య, సయ్యద్ గఫార్, తాండ్ర వెంకటేశ్వర్లు, పి.గోపినాథ్, కనిగిరి బాలవెంకటరమణ, జంకె రమణారెడ్డి, పఠాన్ గులాబ్‌ఖాన్ పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలి

ప్రజాశక్తి -శింగరాయకొండ

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని యుటిఎఫ్ నాయకులు కోరారు. శింగరాయకొండ గవర్నమెంట్ హైస్కూల్‌లో యుటిఎఫ్ శింగరాయ కొండ మండల కౌన్సిల్ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందం ్భంగా యుటిఎఫ్ జిల్లా నాయకుడు జె.కేశవరాజు, జి ఉమామహేశ్వరి, రాజ సులోచన మాట్లాడారు. యుటిఎఫ్, ప్రజా సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మేగడ వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి బాబురెడ్డిని గెలిపించు కోవాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ఎమ్మెల్సీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకొని పనిచేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో కోటపాటి నారాయణ, టి. రామ్మూర్తి, సురేష్ బాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్నా జె కేశవరాజు

యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

యుటిఎఫ్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవాధ్యక్షుడిగా ఎల్. బాలకోటయ్య, అధ్యక్షుడిగా ఎం సురేష్ బాబు, సహాధ్యక్షుడిగా ఎన్.సురేంద్ర కుమార్, సహాధ్యక్షురాలుగా ఉమా, ప్రధాన కార్యదర్శిగా మనోహర్, కోశాధికారిగా జయ ప్రభాకరరావు, కార్యదర్శులుగా ప్రసాద్ రావు , వెంకటేశ్వర్లు, సునీల్ కుమార్ రెడ్డి , ఆనంద్ కుమార్, కె.రమణ, పుష్పావతి, జి.మంజుల ,జిల్లా కౌన్సిలర్లుగా సుధాకర్ రెడ్డి, కృష్ణకుమారి,కొల్లూరు వెంకయ్య ,ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా మల్లి కార్జునరావు, అకాడమిక్ సెల్ కన్వీనర్‌గా బాల కోటయ్య, సాంస్కృతి విభాగం కన్వీనర్‌గా శ్రీనివాసులు రెడ్డి, మహిళా విభాగం కన్వీనర్‌గా షేక్ షకీలా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నగర అభివృద్ధికి సహకరించండి : కమిషనర్

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఆస్తిపన్ను, నీటిపన్నులు సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి సహ కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.వెంకటేశ్వర రావు కోరారు. రాంనగర్ సచి వాలయం పరిధిలో ఆస్తిపన్ను బకాయి దారులతో సోమవారం కమిషనర్ నేరుగా మాట్లా డారు. వెంకటేశ్వర నర్సింగ్ కాలేజి, రైస్‌మిల్లర్స్ అసోషియేషన్ బిల్డింగ్ యజమానులతో సమావేశమై పన్ను బకాయిలు త్వరగా చెల్లించాలని కోరారు. వారం రోజుల్లో బకాయిలు చెల్లిస్తామని సంబంధిత యజమానులు కమిషనర్‌కు తెలిపారు. దీర్ఘకాలింగా పన్ను బకాయి ఉన్నవారికి రెడ్ నోటీసులు ఇవ్వాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట స్థానిక కార్పొరేటర్ చింతపల్లి గోపిచంద్, రెవెన్యూ అధికారి మధుసూదన్‌రావు, సుస్మిత, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న కమిషనర్

నాడు-నేడు పనులు పరిశీలన

మనబడి నాడు-నేడు పథకం ద్వారా 15వ డివిజన్ రాంనగర్ మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్‌లో చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించారు.

తోపుడు బండ్లు అందజేస్తున్న కమిషనర్

తోపుడు బండ్లు అందజేత

ప్రజాశక్తి-దర్శి

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో చిరువ్యాపారులకు రూ. 1,25,000 విలువైన 8 తోపుడు బండ్లను అందోసినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి తెలిపారు. కురిచేడు రోడ్‌లోని ఎస్‌సిఆర్ బిల్డింగ్ వద్ద మున్సిపల్ కమిషనరు వై. మహేశ్వరరావు చేతుల మీదుగా సోమవారం తోపుడు బండ్లను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చిరు వ్యాపారులకు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో తోపుడుబండ్లు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి రెడ్డిమాసు శ్రీనివాసరావు, రవిచంద్రారెడ్డి, కోశాధికారి కర్నా రమణారెడ్డి, సభ్యులు డాక్టర్ బాషా, కోటిరెడ్డి, వైస్ ఎంపిపి సోము దుర్గారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, కోటేశ్వరరావు, రాజారెడ్డి, పేరిరెడ్డి, నారాయణరెడ్డి, భాస్కరరెడ్డి, శివకోటిరెడ్డి పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న మాజీ మంత్రి శిద్ధా దంపతులు

రూ.2లక్షల విరాళం అందజేత

ప్రజాశక్తి-దర్శి

దర్శిలోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానానికి నూతన రథం నిర్మాణం కోసం రూ. 2 లక్షలు విరాళాన్ని మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు అందజేశారు. ఒంగోలులోని తన నివాసంలో శిద్దా రాఘవరావు, ఆయన సతీమణి లక్ష్మీ పద్మావతి, కుమారుడు శిద్దా సుధీర్‌కుమార్ ఆలయ కమిటీ సభ్యులకు సోమవారం రూ.2 లక్షల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ నారపశెట్టి శివప్రసాద్, బోసుల నాగేశ్వరి, గుడిపల్లి నాగలక్ష్మి, మేడా వెంకటనాగేశ్వరరావు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

18 నుంచి బండలాగుడు పోటీలు

గిద్దలూరు : గిద్దలూరులోని పాతాల నాగేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శివరాత్రి పండగ సందర్భంగా ఈ నెల 18 నుంచి రాష్ట్ర స్థాయిలో ఎడ్లకు బండ లాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ముద్దర్ల శ్రీనివాసులు తెలిపారు. ఈ పోటీలను ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు ప్రారం భించనున్నట్లు ఆయన తెలిపారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.60, 000, ద్వితీయ బహుమతిగా రూ.50, 000, తృతీయ బహుమతిగా రూ 40, 000, నాలుగవ బహుమతిగా రూ.30,000, ఐదో బహుమతి రూ. 20,000, ఆరవ బహుమతిగా రూ.10,000 నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన ఎడ్ల యాజమానులు ఈ నెల 17 లోపు తమపేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పూర్తివివరాలకు 9866418478 సెల్ నంబర్‌ను సంప్రదించాలన్నారు.

సర్వనేత్రాలయలో ఉచిత వైద్యసేవలు

ప్రజాశక్తి-ఒంగోలు

స్థానిక అంజయ్యరోడ్డులోని సర్వ నేత్రాలయ కంటి వైద్యశాలలో సోమవారం నుంచి ఈ నెల 18 వరకు ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నట్లు రెటీనా స్పెషలిస్ట్, కంటి వైద్యనిపుణులు డాక్టర్ మానస పెనుమెచ్చ, డాక్టర్ ఉప్పలపాటి శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని రకాల కంటి పరీక్షలపై 30 శాతం రాయితీ ఇస్తామని పేర్కొన్నారు. షుగర్ పేషెంట్లకు ప్రతి శుక్రవారం ఉచితంగా రెటీనా పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా వాసులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని వారు కోరారు.

సిపిఎస్‌ను రద్దు చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-పొదిలి

రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్లు పునరుద్ధరించాలని సిపిఎస్ జిల్లాకన్వీనర్ షేక్ అబ్దుల్ హై కోరారు. కొనకనమిట్ల మండల శాఖ అధ్యక్షుడు బి.కపారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ హై మాట్లాడుతూ ఉద్యోగులు ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు చెల్లించాలన్నారు. పిఎఫ్ లోన్లు ఎపి జిఎల్ఐ లోన్లు, సిపిఎస్ 90 శాతం డిఎ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి పి. బాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థులు బాబురెడ్డి, వెంకటేశ్వరరెడ్డిని గెలిపించాలన్నారు.

యుటిఎఫ్ కొనకనమిట్ల మండల శాఖ కౌన్సిల్

యుటిఎఫ్ కొనకనమిట్ల మండల శాఖ కౌన్సిల్ పొదిలి పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో కొనకనమిట్ల మండల శాఖ అధ్యక్షుడు బి.కపారావు అధ్యక్షతన నిర్వహించారు. ఎన్నికల అధికారిగా పి. బాల వెంకటేశ్వర్లు, ఎన్నికల పరిశీలకులుగా షేక్ అబ్దుల్ హై వ్యవహరించారు. తొలుత మండల ప్రధాన కార్యదర్శి గోనే శ్రీనివాసులు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఆడిట్ నివేదికను మండల ట్రెజరర్ వై హరిబాబు ప్రవేశపెట్టగా దీనిపై కౌన్సిల్లో చర్చ జరిపి నివేదికను ఆమోదించారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నూతన కమిటీ ఇదే..

నూతన కమిటీ ఇదే...

యుటిఎఫ్ మండల గౌరవాధ్యక్షుడిగా బరిగే నరసింహారావు, అధ్యక్షుడిగా బొజ్జ కపారావు, ప్రధాన కార్యదర్శిగా గోనే శ్రీనివాసులు, సహాధ్యక్షురాలుగా జ్యోతి, సహాధ్యక్షుడిగా కొరివి సుబ్బారెడ్డి, ట్రెజరర్‌గా హరిబాబు, జిల్లా కౌన్సిలర్లుగా శ్రీనివాసులు రెడ్డి, నాసర్ మొహమ్మద్, కాసు తిరుపతి రెడ్డి, పి.రమణారెడ్డి, పిఎ. చౌదరి, చంద్రమౌళి, సుమతి, నఫి ఉన్నీసా, మహిళా కార్యదర్శిగా పి రాధ, మండల కార్యదర్శులుగా గాయం కాశిరెడ్డి, కె.సంజీవరావు, పి.చిన్న, పూసపాటి వెంకటేష్, సిహెచ్‌ఎస్. శర్మ , తుళ్లూరి శ్రీనివాసులు, ముట్లూరి సుబ్బారావు, శేఖర్ బాబు, ఓబుల్ రెడ్డి, వి.వెంకటేష్. సిపిఎస్ మండల సబ్ కమిటీ కన్వీనర్ పి.రమేష్ సబ్ కమిటీ సభ్యులుగా యుద్ధం శ్రీను, మునగా రామారావు ,రాంప్రసాద్, కాట్రగడ్డ సుబ్బారావు, కాకునూరి వెంకటేశ్వర్లు, ఫాతిమూన్, దాసరి సాయి రోజా, కుటుంబ సంక్షేమ పథకం కన్వీనర్‌గా బాబూరావు, ఆడిట్ కమిటీ సభ్యులుగా కె. మస్తానయ్య,రఘు, సాంస్కృతిక విభాగం కన్వీనర్లుగా నారాయణ, వేమూరి శ్రీనివాసులు, మస్తాన్, మహిళా కమిటీ కన్వీనర్‌గా రంజాన్ బి, కో కన్వీనర్‌గా సుస్మితారాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఎస్ఐను సత్కరిస్తున్న నాయకులు

ఎస్ఐకు సత్కారం

ప్రజాశక్తి-వెలిగండ్ల

వెలిగండ్ల ఎస్ఐ పరుచూరి మహేష్‌గౌడ్‌ను జై గౌడ సంఘం నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగాకలిసి పూల మాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ జై గౌడ సంఘం అధ్యక్షుడు మల్లాల యల్లప్పగౌడ్, జిల్లా జై గౌడ సంఘం అధ్యక్షుడు కెవిఎస్.గౌడ్, మల్లాల మోహనకష్ణ గౌడ్, మోతుకూరి వెంకటేశ్వర్లు గౌడ్, రాంప్రసాద్‌గౌడ్, మల్లాల చిరంజీవి గౌడ్, మల్లాల సాయికుమార్‌గౌడ్, మల్లాల సాయిరాంగౌడ్, మల్లాల భార్గవ్‌రామ్‌గౌడ్ పాల్గొన్నారు.

నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న నాయకులు

నూతన దంపతులకు ఆశీర్వాదం

అర్థవీడు : మండల పరిధిలోని అంక భూపాలం గ్రామంలో కోళ్ల పాండురంగయ్య కుమార్తె రజిని, వెంకట రమణయ్య వివాహ రిసెప్షన్ వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో పిడతల ప్రవీణ్‌కుమార్ ఒడ్డి, మాజీ ఎంపిపి గుటికే రాజేశ్వర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు డి.రఘునాథ్, ఈశ్వరయ్య వెంకటేష్ ,కోళ్ల పెద్ద రంగయ్య ,కోళ్ల రంగయ్య, రంగా, వలరాజు పాల్గొన్నారు.

పన్నుల బకాయిలు వెంటనే చెల్లించాలి

ఉపరవాణా కమిషనర్ శ్రీకృష్ణవేణి

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

జిల్లాలోని వాహనదారులు వాహన పన్నులు వెంటనే చెల్లించాలని ఉప రవాణా కమిషనర్ డాక్టర్ బి.శ్రీకృష్ణవేణి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. త్రైమాసిక పన్ను బకాయిలు చెల్లించాల్సిన వారికి ఈ పాటికే నోటీసులు అందజేసినట్లు తెలిపారు. పన్ను చెల్లించకుండా వాహనాలు రోడ్లపైకి వచ్చి పట్టుబడితే అపరాధ రుసుం భారీగా చెల్లించాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు. అన్ని రకాల వాహనాలకు హెచ్‌ఎస్‌ఆర్‌సి నంబరు ప్లేట్లను ఏర్పాటు చేసు కోవాలన్నారు. అలా చేయని వారిపై కేసు నమోదు చేస్తామని ఆమె పేర్కొన్నారు. ప్రతి వాహనదారుడు విధిగా పొల్యూషన్,ఇన్సురెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలను వాహనంలో అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

విద్యార్థులకు అన్నదానం

పామూరు : కనిగిరి మాజీ ఎమ్మెల్యే ఇరిగినేని తిరుపతినాయుడు 6వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని మోపాడు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు టిడిపి నాయకులు దేవరపు మాల్యాద్రి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోపాడు గ్రామ టిడిపి బిసి సెల్ అధ్యక్షుడు ఖాజా మస్తాన్, దారపనేని నాగేశ్వరావు పాల్గొన్నారు.

25న మండల సమావేశం

సంతనూతలపాడు రూరల్ : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బి. విజయ అధ్యక్షతన ఈనెల 25న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ కె. రాఘవేంద్ర సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఎంపిడిఒ తెలిపారు.

92 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో 247 ఎఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 92 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ తెలిపారు. కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీధర్ మాట్లాడారు. వివిధ కళాశాలలకు చెందిన 394 మంది విద్యార్థులు ప్రాంగణ ఎంపికలకు హాజరైనట్లు తెలిపారు. ముఖాముఖి, ఇంటర్వ్యూలు నిర్వహించి 92 మందిని వాయిస్, నాన్ వాయిస్ ఎగ్జిక్యూటివ్‌లు ఎంపిక చేసి నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపల్ జివికె.మూర్తి, ప్లేస్ మెంట్స్ డీన్ కె. రూప, స్టూడెంట్స్ డీన్ ఆర్.వీరాంజనేయులు, కళాశాల అధ్యాపక సిబ్బంది, తదితరులు అభినందనలు తెలియజేశారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

ఆలయ అభివృద్ధికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి రామ్‌నగర్‌లోని సీతారామస్వామి ఆలయ అభివృద్ధికి రామతీర్థం యోగివేమన రెడ్డిసేవా సమితి అధ్యక్షుడు, మద్దిపాడు ఎఎంసి మాజీ ఛైర్మన్ మారం వెంకారెడ్డి రూ.25 వేల ఆర్థిక సాయాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వెంకారెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయం అందిస్తామని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు రామడుగు సుబ్బారావు,పివి.శివనాగరాజు మాట్లాడుతూ ఈనెల 22న ఆలయ వార్షికోత్సవం నిర్వహించున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి సహకారం అందించిన మారం వెంకారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పొదిలి రాములు, యాసారపు వెంకటేశ్వర్లు, ఫణికుమార్, కసునూరి శ్రీనివాసరావు, రమణయ్య, కె. ఏడుకొండలు, ,పి. రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న మారం వెంకారెడ్డి

రహదారి నిబంధనలు పాటించాలి : ఎస్ఐ

ప్రజాశక్తి-టంగుటూరు

వలస పనుల నిమిత్తం కూలీలను ఒకచోట నుంచి మరొక చోటకు తీసుకెళ్లే క్రమంలో ఆటో డ్రైవర్లు రహదారి నిబంధనలను తప్పకుండా పాటించాలని ఎస్ఐ షేక్ ఖాదర్ భాషా తెలిపారు. స్థానిక టోల్ ప్లాజా వద్ద పరిమితికి మించి కూలీలతో ప్రయాణిస్తున్న ఆటోలను ఆపి డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పరిమితికి మించి ఆటోలో కూలీలను ఎక్కించుకోవడం వల్ల డ్రైవింగ్ ఇబ్బందికరంగా మారి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఖాదర్ భాషా హెచ్చరించారు. అనంతరం రాత్రి సమయాలలో ప్రమాదాలను ముందు జాగ్రత్తగా గుర్తించి నివారించేందుకు జాతీయ రహదారిపై పలు ప్రాంతాలలో రేడియం స్టిక్కర్లను పోలీస్ సిబ్బంది అతికించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ



ఆనంద్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్

విద్యార్థికి అభినందనలు

శింగరాయకొండ : నెల్లూరు జిల్లా ఆత్మకూరులో రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలు నిర్వహించారు. అండర్ -14 విభాగంలో శింగరాయకొండలోని శ్రీ చైతన్య శింగరాయకొండ విద్యార్థి కె. ఆనంద్ సత్తా చాటాడు. ఈ సందర్భంగా ఆనంద్‌కు సోమవారం అభినంద సభ నిర్వహించారు. సభలో పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్ సూర్యరావు మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక వికాసంతో పాటు శారీరక వికాసం కూడా అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ శ్రీనివాస్, ఎఒ మధు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వేణు, వంశీ, ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

15న విద్యుత్ అదాలత్

మార్కాపురం : మార్కాపురం పట్టణంలోని విద్యుత్ కార్యాలయ ఆవరణలో ఈనెల 15న విద్యుత్ వినియోగదారుల అదాలత్ నిర్వహిస్తున్నట్లు మార్కాపురం ఇఇ నాగేశ్వరరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అదాలత్‌లో విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకు విశ్రాంత జడ్జి విక్టర్ ఇమ్మానియేలు పాల్గొంటారన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారంతో పాటు అవగాహన సదస్సు కూడా నిర్వహిస్తామన్నారు.

వైసిపి సోషల్ మీడియా

మండల కన్వీనర్‌గా ప్రభుదాసు

మద్దిపాడు : వైసిసి సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా మద్దిపాడు బీసీకాలనీకి చెందిన అరబోలు ప్రభుదాసు నియమితులయ్యాడు. కో కన్వనర్‌గా పెరు బాకాల సాయి సుమంత్, కె. ప్రతాప్ కుమార్, నాయుడు శివ బొమ్మలు, జశ్వంత్ కుమార్ నియమితులయారు ఈ సందర్భంగా ప్రభుదాసు మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్ బాబు, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, వైసిపి నాయకుడు సంజీవరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

వైసీపీ ప్రభుత్వానికి నూకలు చెల్లాయి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వైసీపీ ప్రభుత్వానికి నూకలు చెల్లాయని టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. సోమవారం టిడిపి ఆధ్వర్యంలో యర్రగొండపాలెం పట్టణంలోని చైతన్య నగర్‌లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని నమోదు చేసుకున్నారు. అనంతరం ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి మొదటి రోజు నుంచి ఈ రోజు వరకు ప్రజలపై ఆర్థిక భారం మోపటం తప్ప, ఒక్క సంక్షేమం కూడా అందించలేదన్నారు, నిత్యావసర ధరలు, వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్, బస్సు చార్జీలను పెంచి పేదలపై భారం మోపారన్నారు. ప్రజా వేదిక కూల్చటం మొదలుకొని బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనార్టీలపై దాడులు చేయటం, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టటం జగన్ ప్రభుత్వానికి అలవాటు అయ్యిందన్నారు. నాడు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసి, ఎస్సి, ఎస్టీ, మైనార్టీల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల సంక్షేమానికి కషి చేయటం జరిగిందని తెలిపారు. అయితే అధికారంలోకి వచ్చిన వైసీపీ పాలకులు మాత్రం ప్రజా సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచి ప్రజలకు వెన్నుపోటు పొడిచారన్నారు. ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వానికి రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదని, ప్రజాక్షేత్రంలో వైసీపీ ప్రభుత్వానికి నూకలు చెల్లాయన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, రాబోయే ఎన్నికల్లో యర్రగొండపాలెం నుండి మీ మద్దతు తెలియచేయాలని, మీ దీవెనలతో మన యర్రగొండపాలెం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు, రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే అని, ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివద్ధి నారా చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ మస్తాన్‌వలి, మంత్రునాయక్, పయ్యావుల ప్రసాద్, ఎస్ఎండి యూసుఫ్, కాకర్ల కోటయ్య, సత్యనారాయణ గౌడ్, కామేపల్లి వెంకటేశ్వర్లు, కొత్తమాసు సుబ్రమణ్యం, పెరుమాళ్ళ మల్లికార్జున, ఆడుసుమల్లి రామచంద్రరావు, రామకృష్ణ, చిట్యాల వెంగళరెడ్డి, మహిళ నాయకురాలు రవణమ్మ, గురిజేపల్లి జిలాని, షేక్ వలి, కొత్త బాస్కర్, తోట మహేష్ నాయుడు, షేక్ ఇస్మాయిల్, మలిపెద్ది రామకష్ణ, దొంతా వెంకటరావు, షేక్ రఫీ, కిషోర్ సింగ్, చెవుల అంజయ్య, నక్కా రాములు, చేదూరి కిషోర్, కె జిన్నా, కోటా డేవిడ్, చేదూరి లక్షయ్య, చేదూరి గంగయ్య, పమిడిమర్రి కిషోర్, ఆతుకూరి కిష్టయ్య, కొల్లా పుల్లారావు, యక్కలి ప్రసాద్, పేరం నాగిరెడ్డి, పాలడుగు వెంకట కోటయ్య, సూరె గుప్తా, సేవ్యా నాయక్, పమిడిమర్రి కిషోర్, దుర్గా, యక్కలి తిమ్మయ్య, ఇమ్మడిశెట్టి చిన్న వెంకటేశ్వర్లు, సురే చిన్న శివాంజనేయులు, పెరుమాళ్ళ మోహన్, సురేష్, నాగరాజు వెంకటేశ్వర్లు, మాగులూరి వెంకటేశ్వర్లు, ఉన్నం నరసింహారావు, చేదూరి లక్ష్మయ్య, ఆనంద్, మాగులూరి వెంకటటేశ్వర్లు, లగడపాటి రామయ్య పాల్గొన్నారు.

వైపాలెంలో ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు

మాట్లాడుతున్న రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు

తోపుడుబండ్ల పంపిణీ

ప్రజాశక్తి-అద్దంకి

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డెక్కన్, రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి క్లబ్బుల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత తోపుడుబండ్ల పంపిణీ కార్యక్రమం సోమవారం గీతా మందిరంలో జరిగింది. ముందుగా మినీ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఈ కార్యక్రమం జరిగింది. అసిస్టెంట్ గవర్నర్ గల్లా సాంబశివరావు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, కార్యదర్శి చిన్ని మురళీకృష్ణ, కోశాధికారి తమన్న శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య పసుపులేటి ఆంజనేయులు. జాగర్లమూడి శ్రీలక్ష్మి, కొల్లా భువనేశ్వరి, మలాది శ్రీనివాసరావు, కొల్లిపర నాగయ్య, ఊటుకూరు రామకోటేశ్వరరావు, గురుశేఖరు తదితరులు పాల్గొన్నారు. రోటరీ చేయూత చక్రాల కార్యక్రమంలో పదిమంది లబ్ధిదారులకు రూ.1,50,000 విలువైన తోపుడు బండ్లను అందజేశారు. అసిస్టెంట్ గవర్నర్ మాట్లాడుతూ పదిమంది కుటుంబాలకు జీవనోపాధి కల్పించడం గొప్ప పని అని అన్నారు. లబ్ధిదారులు ఈ బండ్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సంక్షేమ సారథి జగనన్న: కోన

ప్రజాశక్తి-కర్లపాలెం

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్ని నెరవేచిన వ్యక్తి, మాట తప్పని, మడిమ తిప్పని నాయకుడు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. సోమవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో సంక్షేమ పథకాల పత్రికలు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చూడాలన్నారు. సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. రాబోయే రోజుల్లో బాపట్ల జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యారం వనజ, ఉపాధ్యక్షులు పి సుబ్బారావు, కాగిత బుల్లయ్య, సర్పంచి మల్లెల వెంకటేశ్వర్లు(ఆదాం) మండల కన్వీనర్ సీతారామరెడ్డి, మాజీ ఎంపీటీసీలు మీరయ్య, శివారెడ్డి, శామ్యూల్ జాన్, నాయకులు సలగల ధర్మేంద్ర, అర్జున్‌రెడ్డి, పరమానంద కుమార్, పులుగు లక్ష్మారెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు కరపత్రాలు పంచుతున్న కోన

బాల్యం నుంచే పోటీతత్వం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-కర్లపాలెం

బాల్యం నుంచే విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలని కర్లపాలెం రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు తిమ్మరాజు వెంకట సుబ్బారావు అన్నారు. సోమవారం రామకృష్ణ మిషన్ 125వ ఆవిర్భావ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కర్లపాలెం రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో మండలంలోని భార్గవి హైస్కూల్‌లో జాగృతి సాంస్కృతిక పోటీలు విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టువదలకుండా చదివితే విజయం సాధించవచ్చని అన్నారు. అనంతరం పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, భార్గవి హైస్కూల్ అధినేత పేరాల వెంకట సురేష్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు

మలేరియా రాపిడ్ టెస్టులపై శిక్షణ ఇస్తున్న టెక్నీషియన్

మలేరియా రాపిడ్ పరీక్షపై ఆశాలకు శిక్షణ

ప్రజాశక్తి-కారంచేడు

కారంచేడు మండలం స్వర్ణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నాడు మలేరియా రాపిడ్ డయాగ్నొస్టిక్ పరీక్షపై ఆశలకు స్థానిక ల్యాబ్ టెక్నీషియన్ బయ్య శంకర్ శిక్షణ ఇచ్చారు. చలి జ్వరంతో బాధపడుతున్న వారికి అందుబాటులో మలేరియా రాపిడ్ టెస్ట్ ఆశల ద్వారా స్వర్ణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో టెస్టులు చేసేందుకు జిల్లా మలేరియా అధికారి సూచనల మేరకు సోమవారం స్వర్ణ పంచాయతీలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శిక్షణ ఇచ్చారు. రక్తం ఎలా సేకరించాలి, సేకరించిన రక్తాన్ని మలేరియా కిట్లలో ఎలా వేసి పరీక్ష చేయాలి, పరీక్ష అనంతరం కిట్లు ఎలా బయో మెడికల్ వేస్ట్ నిర్వహించాలి, పరీక్ష చేస్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పరీక్ష ఫలితాలను ఏ విధంగా నిర్ధారించాలి అన్ని విషయాలపై ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఎం శాలిని, డాక్టర్ ప్రియ, హెచ్ఈ మీనా కుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పఠాన్ రాజేష్

షాదీ తోఫా పథకంపై ఆంక్షలు తొలగించాలి

ప్రజాశక్తి-బాపట్ల

షాదీ తోఫా పథకం ఆంక్షలను తొలగించాలని కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు పఠాన్ రాజేష్ డిమాండ్ చేశారు. సోమవారం షాదీ తోఫా పథకంపై విధించిన అనేక ఆంక్షలను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ పట్టణంలో అంబేద్కర్ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం మహిళలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మైనారిటీలకు షాదీ తోఫా ద్వారా రూ.50 వేలు వివాహ దరఖాస్తు చేసుకున్న ముస్లిం పేదలకు ఆర్థిక సహాయం అందజేశారన్నారు. వైసీపీ అధికారంలోకి వస్తే రూ. లక్ష ఇస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ముస్లిం మహిళలను మోసం చేశారని విమర్శించారు. వరుడు పదో తరగతి ఉత్తీర్ణుడై ఉండాలని ప్రకటించడం దారుణమని అన్నారు. పదో తరగతి వరకు చదువుకోలేని నిరుపేద ముస్లింలకు ఈ పథకం వర్తించదా అని ప్రశ్నించారు. చేతి వృత్తులపై ఆధారపడి చదువుకోలేని నిరక్షరాస్యులైన ముస్లింలకు ఈ పథకం వర్తించదని ప్రకటించడం పేద ముస్లింల అభ్యున్నతి పట్ల ముఖ్యమంత్రి వైఖరి స్పష్టమవుతుందన్నారు. షాదీ తోఫా నిబంధనలను తక్షణమే సడలించి నిరుపేద ముస్లింలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పదో తరగతి ఉత్తీర్ణత పేరుతో షాదీ తోఫా పథకంలో కోత విధించడం విచారకరమన్నారు. ఆంక్షలను తొలగించి పేదల వివాహానికి తప్పనిసరిగా రూ.లక్ష పారితోషికం అందించాలని ప్రభుత్వానికి సూచించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రాంబాబు, దండు రేణుక, షేక్ మజురున్నిసా, షేక్ బాజి, రేష్మ, ఫాతిమా, సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-అద్దంకి

స్పర్శ కుష్టువ్యాధి ప్రచార కార్యక్రమంలో భాగంగా మోదేపల్లి ఆరోగ్య కేంద్రం ఆరోగ్య సిబ్బంది మండలంలోని సింగరకొండ పాలెం గిరిజన కుటుంబాల నివాస ప్రాంతాలలో, గోపాలపురం హరిజన ప్రాంతాల్లో కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి మార్టూరు సెక్టార్ లెప్రసీ డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ ఎన్ శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. ప్రజలు ఎవరికైనా కాళ్ల చేతులు, కండరాలలో బలహీనత ఉండటం, చేతులు నరాలు తిమ్మిర్లుగా ఉండడం, కళ్ళు పూర్తిగా మూసుకోలేకపోవడం, చర్మం, చెవి తమ్మెలపై బుడుపులు ఉంటే డాక్టర్ను సంప్రదించాలని కోరారు. ఈ వ్యాధి ఇరువురు ముఖాముఖిగా మాట్లాడుతున్నప్పుడు నోటి తుంపర్ల ద్వారా కూడా వ్యాప్తి చెందుతుందని అన్నారు. గోపాలపురం అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులను పరీక్ష చేసి తెల్ల మచ్చలు ఉన్న వారిని గమనించి మందులు పంపిణీ చేశారు. విటమిన్ ఏ లోపాలు రాకుండా కోడిగుడ్లు తినాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి నీలం రామకోటేశ్వరరావు, పిహెచ్‌సి లెప్రసీ నోడల్ అధికారి షేక్ అబ్దుల్ సత్తార్, ఆరోగ్య కార్యకర్తలు ఎన్ ఏసమ్మ, పి శివ పార్వతి, ఆశాలు పాల్గొన్నారు.

నేడు మార్టూరు మండల సమావేశం

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

మార్టూరు మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపిపి భూక్యా శాంతిభాయి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ గరికపూడి నితిన్ సోమవారం తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఎంపిడిఓ కోరారు.

మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

ఎమ్మెల్సీ ఎన్నికల కోసం

అదనంగా మూడు పోలింగ్ కేంద్రాలు

కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించడానికి మూడు అదనపు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయ డానికి ఎన్నికల కమిషన్‌కు ప్రతిపాదనలు పంపడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ విజయకృష్ణన్ చెప్పారు. సోమవారం బాపట్ల కలెక్టరేట్ లో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో ఉపాధ్యాయ నియోజకవర్గ స్థాయిలో ఎన్నికలు నిర్వహించడానికి 13 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో గ్రాడ్యుయేట్ నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించడానికి 24 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 1400 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాల్లో అదనంగా మరొక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ నేపథ్యంలో చీరాల మండలంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించడానికి మరో రెండు పోలింగ్ కేంద్రాలను, వేటపాలెం మండలంలో మరొక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎన్నికల కమిషన్‌కు ప్రతిపాదనలు పంపనున్నట్లు కలెక్టర్ చెప్పారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా రెవెన్యూ అధికారి కె.లక్ష్మీశివజ్యోతి, ఎన్నికల సూపరింటెండెంట్ సుశీల, సిపిఎం జిల్లా కార్యదర్శి జి.గంగయ్య, బహుజన సమాజ పార్టీ ప్రతినిధి కాగిత కోటేశ్వరరావు, సిపిఐ నాయకులు జాలాది భాగ్యశ్రీధర్, భారతీయ జనతా పార్టీ నాయకులు జి.వి.ఎల్.మోహన్‌గౌడ్, టిడిపి నాయకులు బి.హనుమంతరావు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై ప్రత్యేక దృష్టి

- అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం
- డయల్ యువర్ కలెక్టర్‌కి విశేష స్పందన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ అధికారులను ఆదేశిం చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో 'డయల్ యువర్ కలెక్టర్' కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ప్రజలు ఫోన్లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

– పొన్నలూరు మండలం పొన్నలూరు గ్రామం నుండి పి. సుజాత ఫోన్ చేసి జిల్లా పరిషత్ భూమిని ఆక్రమించారని కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. కాగా తక్షణమే ఈ విషయంపై విచారణ జరిపి.. తగు చర్యలు తీసుకోవాలని పొన్నలూరు మండల తహశీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు.

– మర్రిపూడి మండలం, పన్నూరు గ్రామం నుంచి ఆర్. కొండయ్య ఫోన్ చేసి తమ భూమి ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు.

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

– పొన్నలూరు మండలం చెరువుకొమ్ముపాలెం నుండి డి. సింగయ్య ఫోన్ చేసి తమ పొలంలోకి వెళ్లడానికి వీలులేకుండా కంచె వేశారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలని పొన్నలూరు మండల తహశీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు.

– సంతనూతలపాడు మండలం, సంతనూతలపాడు గ్రామం నుంచి సిహెచ్.రాము ఫోన్ చేసి తన కుమార్తె ప్రియాంక ఆరోగ్యం బాగోలేదని, వైద్యం చేయించే స్తోమత తమకు లేదని, వైద్య సదుపాయం కల్పించి ఆదుకోవలసినదిగా కలెక్టర్‌ను కోరారు. ఈ విషయమై తగిన చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎం.అభిషిక్త్‌కిషోర్, డిఆర్ఒ బి.చినఓబులేసు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన డిఇఓ రమేష్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన పిల్లి రమేష్ సోమవారం కలెక్టర్ దినేష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. జిల్లాకు పేరు తెచ్చేలా పనిచేయాలని డిఈఓకు వారు సూచించారు

కలెక్టర్‌ను కలిసిన డిఇఓ

ఎమ్మెల్సీ ఎన్నికల

క్లెయిమ్స్ 15 లోపు పూర్తి చేయాలి

అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎమ్మెల్సీ ఎన్నికల క్లెయిమ్స్‌ను ఈ నెల 15 నాటికి క్లియర్ చేయాలని కలెక్టర్ ఏఎస్. దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ ఎన్నికల నిర్వహణకు సంబంధించి సోమవారం ప్రకాశం భవనంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల తో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఎక్కడా ఉల్లంఘనకు గురికాకుండా పర్యవేక్షిస్తున్నామన్నారు. ప్రచారం, ఎన్నికల కోడ్ విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే నివత్తి చేయడానికి కలెక్టరేట్‌లో 1077 నెం బరుతో కాల్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై రాజకీయ పార్టీల ప్రతినిధులు అడుగగా ఒంగోలు డివిజన్‌లో 8, మార్కాపురం డివిజన్‌లో 3, కనిగిరి డివిజన్‌లో చొప్పున ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

పెండింగ్ క్లెయిమ్స్‌ను సత్వరమే పరిష్కరిం చేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ దిశగా అధికారులకు అప్పటికప్పుడే ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సి ఉండటంతో వారిని త్వరగా గుర్తించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సామగ్రి, వాటి రవాణా, వెబ్ క్యాస్టింగ్ తదితర విషయాలలో సమన్వయంతో పనిచేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్, మార్కాపురం సబ్‌కలెక్టర్ సేతుమాధవన్, ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు. కనిగిరి ఆర్డీవో సందీప్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గ్లోరియా, అన్ని మండలాల తహశీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ బాపట్ల జిల్లా కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-అద్దంకి

బాపట్ల జిల్లా యుటిఎఫ్ ప్రథమ కౌన్సిల్ ఎన్నిక అద్దంకిలో జరిగింది. జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. గౌరవాధ్యక్షులుగా సిద్ధం పాపారావు, అధ్యక్షులుగా జడ వినయ్‌కుమార్, సహాధ్యక్షులుగా రావూరి హరిప్రియ, బండి భిక్షాలుబాబు, ప్రధాన కార్యదర్శిగా అడుగుల శ్రీనివాసరావు, కోశాధికారిగా మచ్చు వెంకటేశ్వరరెడ్డి, జిల్లా కార్యదర్శులుగా శాంతారావు, రవిబాబు, చెంచయ్య, సుబ్రహ్మణ్యం, హరిబాబు, శ్రీనివాసరావు, రామాంజనేయులు, జానీ బాషా, సురేష్, విజయలక్ష్మి, సుజాత, రాష్ట్ర కౌన్సిలర్స్‌గా వెంకయ్య, బాపయ్య, పద్మావతి, హరిపూర్ణ ప్రసాద్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులుగా బాబూరావు (కన్వీనర్), హబీబ్, వలిఖాన్, కోటేశ్వరరావు, సుబ్బారావు, ఎయిడెడ్ కన్వీనర్‌గా కె.శ్రీనివాసరావు, జిల్లా అకడమిక్ సెల్ సభ్యులుగా హనుమంతరావు, ఖాసిం ఎన్నికయ్యారు.

సమస్యల పరిష్కారం కోసం

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకుందాం

సిఐటియు ఆధ్వర్యంలో ప్రచారం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం పెద్ద దోర్నాలలో సిఐటియు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు డికెఎం.రఫీ మాట్లా డుతూ అనేక ఉద్యోగ, కార్మిక సంఘాలు బలపరుస్తున్న పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డిని, ఉపాధ్యాయ నియోజకవర్గ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. జూనియర్, డిగ్రీ కళాశాలలో పనిచేసే కాంట్రాక్ట్, గెస్ట్ అధ్యాపకులందరినీ రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. గౌరవప్రదమైన వేతనాలు, సర్వీస్ కోసం ఒక విధానాన్ని ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలోని ప్రభుత్వ

ప్రచారం చేస్తున్న సిఐటియు నాయకులు

పంచాయతీరాజ్, మున్సిపల్, ఎయిడెడ్, గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలల్లోని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించేలా రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత నెలకొందన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పానుగంటి పిచ్చయ్య, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో

4143 కేసులు పరిష్కారం

బాపట్ల ఎస్‌పి వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కేసుల సత్వర పరిష్కారానికి చక్కని వేదిక జాతీయ మెగా లోక్‌అదాలత్ అని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్‌పి మాట్లాడుతూ ఫిబ్రవరి 11న జరిగిన జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో జిల్లా పోలీస్ అధికారులు విచారణ దశలో ఉన్న కేసులు మరియు కోర్టులో ట్రయిల్ పెండింగ్ ఉన్న కేసులలో కక్షిదారులు మధ్య రాజీ కుదిర్చి, కొన్ని కేసులలో ముద్దాయిలకు అపరాధ రుసుము విధింపజేసి.. 838 క్రిమినల్ కేసులు, 3304 పెట్టీ కేసులు మొత్తం కలిపి 4143 కేసులను పరిష్కారం చేసినట్లు తెలిపారు. జిల్లా పోలీస్ అధికారులు ప్రణాళిక బద్ధంగా ముందు నుంచి లోక్‌అదాలత్‌లో రాజీ చేయదగిన కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి.. ఇరుపక్షాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారి మధ్య ఉన్న సమస్యను పరిష్కరించి స్నేహపూర్వక వాతావరణం తీసుకువచ్చి జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో వారి కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. నిరంతరం పోలీస్‌స్టేషన్ పరిధిలో క్రిమినల్ కేసులు, కుటుంబ కలహాలు, భార్యాభర్తల గొడవలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ కేసులు మరియు ఇతర కేసులలోని ఇరుపక్షాల కక్షిదారులు వారి వారి కేసులను కోర్టులలో పరిష్కరించుకోవడానికి ఎక్కువ కాలపరిమితి పడుతుంటుందని, అటువంటి కేసులు లోక్‌అదాలత్‌లో పరిష్కారం చేసుకుంటే బాధితులకు సకాలంలో సత్వర న్యాయం చేకూరుతుందని, కేసుల సత్వర పరిష్కారానికి చక్కని వేదిక జాతీయ మెగా లోక్ అదాలత్ అని ఎస్పి పేర్కొన్నారు.

శనగ కనీస మద్దతు ధర రూ.5335: జేసీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రైతులు పండించే పంటలకు శనగలు క్వింటాలుకు రూ.5335, మినుములు రూ.6600 కనీస మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయించి ఎపి మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోలుకు ఆదేశాలు ఇచ్చినట్లు సంయుక్త కలెక్టర్ ఎం.అభిషిక్త్‌కిషోర్ తెలిపారు. ఈ-క్రాప్‌లో నమోదైన రైతులు వారికి సంబంధించిన రైతుభరోసా కేంద్రాలలో ఈనెల 15 నుండి విఎఎ, విహెచ్‌ఎల ద్వారా సిఎంయాప్‌లో పేర్లను నమోదు చేసుకోవటానికి అవకాశం కల్పించారన్నారు. జిల్లాలోని మినుములు, శనగ రైతులు వారి పేర్లను నమోదు చేసుకొనే సమయంలో పంట నూర్పిడి తేదీని కూడా నమోదు చేసుకోవాలన్నారు. తద్వారా వారి సరుకును అమ్ముకొను తేదీ రిజిస్టర్ మొబైల్ నెంబర్‌కు సమాచారం వస్తుందన్నారు. రైతులు తమ సరుకును అమ్మే సమయంలో మొబైల్ నెంబరు, ఆధార్, బ్యాంక్‌కు లింక్ అయ్యిందో, లేదో సరిచూసుకోవాలన్నారు. లేకపోతే వారి సరుకుకు సంబంధించిన చెల్లింపులు పొందలేరన్నారు. రైతులు వారి పంటను శుభ్రపరుచుకొని, ఆరబెట్టుకొని తేమ శాతం శనగలకు 14 శాతం, మినుములకు 12 శాతం లోపు ఉండి ప్రభుత్వం సూచించిన నాణ్యతా ప్రమాణాలలో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జేసీ కోరారు.